# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం । 19 । జూన్ । 2025 । పేజీలు: 7




5

## చెరువుల్లో మట్టి దోపిడీ..



## పంట రుణాలు సకాలంలో మంజూరు చేయాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్18 (ప్రజాజ్యోతి):** జిల్లాలో వ్యవసాయ, మత్స్య, గ్రామీణ, పట్టణ ఉపాధి రంగాల అభివృద్ధికి బ్యాంకులు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఎల్‌డీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి డిసిసీ, డీఎల్ఆర్‌సి సమావేశంలో శాసన సభ్యులు, బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పంట రుణాలను లక్ష్యంగా తీసుకొని సకాలంలో మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. పంట భీమా అమలుపై సానుకూల దృష్టితో ముందుకు సాగాలని చెప్పారు. పీఎం విశ్వకర్మ, పీఎం ఈజీపి, డెయిరీ యూనిట్లు, మత్స్యకారుల రుణాలు, ఎస్‌హెచ్‌జీ మహిళల వ్యక్తిగత, సంఘాల రుణాలు, ముద్ర, రాజీవ్ యువ కిరణల వంటి పథకాల ..మిగతా 4లో

### పిఎం -జన్ మాన్ పథకం ద్వా రా

# గిరిజన గ్రామాలలో వసతులు





**30 వరకు గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి):** పీఎం జన్మాన్ పథకం ద్వారా గి రిజన గ్రామాలలో ఇళ్లు, తాగు నీరు, విద్య, ఆరోగ్యం, రహ దా రులు వంటి ప్రాథమిక మౌలిక వసతులు పై దీనికి తోడు గా డీఏ జిగువా పథకం సామా జి క న్యాయం, ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి అవకాశాల ద్వారా వెనుకబడిన వర్గాలను సాధి కారత దిశగా నడిపించే దిశలో భాగంగా జూన్ 15 నుండి జూ న్ 30 వరకు గ్రామాల్లో క్యాంపులు నిర్వహిస్తున్న నేప థ్యం లో బుధవారం భీంపూర్ మండలం గుంజాల గ్రామంలో రైతు సదస్సులు, జన్మాన్ క్యాం ప్ లను పరిశీలించి గిరిజను లు, సామాజికంగా వెనుకబడి న వర్గాల్లో వంద శాతం లబ్ధిదారుల నమోదు లక్ష్యం గా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు.

..మిగతా 4లో

# జిల్లాలో మొదటి సారిగా అభయ మైటాక్సీ ఇస్ సేఫ్




5

### రైతు భరోసా పథకంలో జిల్లాలోని

# 95, 975 మంది రైతుల ఖాతాలలో 109 కోట్లు జమ

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 95 వేల 975 మంది రైతుల ఖాతాలలో 109 కోట్ల 85 లక్షల రూపాయల వానాకాలం పెట్టుబడి సాయం నగదును జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్, ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమైన వేళ ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించడంతో రైతులు ఆనందంగా ఉన్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు 4 లక్షలకు పైగా ఎకరాల విస్తీర్ణంలో పత్తి కంది పెసర సోయాబీన్ తదితర పంటలను రైతులు సాగు చేస్తూ ఉంటారని తెలిపారు జిల్లాలోని 1 లక్ష 42 వేల 386 మంది రైతులకు 264 కోట్ల 30 లక్షల




రూపాయల పెట్టుబడి సహాయం అందించవలసి ఉండగా బుధవారం వరకు 4 ఎకరాల లోపు ఉన్న 95 వేల 975 మంది రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించడం జరిగిందని త్వరలోనే మిగతా వారికి అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలని యువజన రాష్ట్ర అధ్యక్షునికి వినతి

**అందజేసిన యువజన మండలఅధ్యక్షులు**

**వాంకిడి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి స్వాగతం పలుకుతూ. వాంకిడి యువత ప్రధాన సమస్యలను వివరించిన వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్.

1) శాశ్వత ఆట స్థలం, 2) గ్రంథాలయ భవనం , 3) చిల్డ్రన్ పార్క్ ఈ 3 ప్రధాన సమస్య లను వివరిస్తూ రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ పాక్స్ ఛైర్మెన్ దాదాజీ గారు, సీనియర్ నాయకులు మల్లయ్య, గుండన్నా, ఝాడే తిరుపతి, ఝాడే శ్రీను,మాజీ సర్పంచ్ కినక సోము, సంతోష్, పాత్య, సమేల రమేష్, సాధశివ, కినక శ్రీను, పంద్రం సురేష్, మడవి చందు, మారసుకోలా ప్రసాద్,సతీష్, కిషోర్ ముఖ్య కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



# యోగాతో సృజనాత్మకత పెంపొందుతుంది

**విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న శక్తులను బయటకి తీసేది యోగ.**

**బోథ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి సంగీత**

**బోథ్, జూన్ 18 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో బుధవారం సోనాల ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ మునిగెల యోగిత యోగ పై విద్యార్థులకు పలు ఆసనాలపై అవగాహనను కల్పిం చారు. అనంతరం యోగా శిక్షకురాలు మాట్లాడుతూ నేడు యోగ విద్యార్థులకి ఎంతో ముఖ్యం అని విద్యా ర్థులకి మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యానికి యోగ ఎంతో ఉపయోగ పడుతుంది అని ప్రస్తుతం వాతా వరణములో మార్పులు మొదలు అయినప్పుడు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది ఆ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో శిక్షణ తరగతుల్లో అవగాహన కూడా కల్పిస్తున్నాం అని అలాగే చిన్న చిన్న విషయాలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు అలాంటి ఆలోచనలు రాకుండా యోగ మానసిక స్థైర్యాన్ని అందిస్తుంది అని అన్నారు. నెక్ మరియు కంటికి సంబంధించినవి, షోల్డర్‌కి సంబంధించిన ఆసనాలు తాడసనం, వృక్షాసన్, పాద హస్తసాన్, అర్ధ చక్రాసన్, త్రికోణాసన్, భద్రాసన్, వజ్రసన్,ఉష్ట్రాసనము వంటి ఆసనాలను విద్యార్థులచే వేయించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి. సంగీత మాట్లాడుతూ యోగ చేయడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది, పరీక్షల సమయంలో విద్యార్థుల ఆందోళనలు దూరం చేయడంలో యోగ ఉపయోగపడుతుంది అని జిల్లాలో ఇలాంటి యోగ కార్యక్రమాలు విద్యార్థులకి ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బి.లత, పిటి రాజ్యలక్ష్మి అధ్యాపకబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.







# కొత్త సమస్యలు సృష్టించవద్దు

**నియోజకవర్గ అభివృద్ధికి ప్రాంత విభేదాలు లేకుండా పారదర్శకంగా పనిచేస్తా**

**ఖానాపూర్ లోనే స్కూల్ నిర్మించాలన్న స్థానిక యువత**

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పై క్లారిటీ ఇచ్చిన శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాంతీయ విభేదాలు లేకుండా పారదర్శకంగా అభివృద్ధి చేస్తానని కొత్త సమస్యలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేయవద్దని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు ఇటీవల నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విష యంలో స్థానిక యువకులు ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రం లోని లోనే ఏర్పాటు చేయాలని కోరిన సందర్భంగా స్కూల్ మంజూరుకి సంబంధించిన వివరాలను తెలి పారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట తీసుకున్న తదుపరి ఖానాపూర్ మండల అప్పటి తాసిల్దార్ మామిడి శివరాజ్ ప్రస్తుతతాసిల్దార్ సుజాత తో సంప్రదించి 30 ఎకరాల స్థలం కావాలని కోరానని అదేవిధంగా పెంబి దస్తురాబాదు కడెం మండలాల్లో సైతం తాసిల్దారులు ఇతర అధికారులతో ప్రభుత్వ భూమి కోసం ప్రయ త్నాలు చేసినప్పటికీ సాధ్యం కాకపోతేనే ఉట్నూర్ మం డల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ భూమిని స్వీకరించే రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసినట్టు వివరించారు ఖానాపూర్ లో డిగ్రీ కళాశాల మంజూరు కి ఒక ఎకరం స్థలం చూపడం సాధ్యం కానిది 30 ఎకరాలు ఎలా సాధ్యమవుతుందని అన్నారు సర్వేనెంబర్ 281 స్థానిక కొమరం భీం చౌరస్తా డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో కలదని తమకు తెలుపడం వల్లే తాసిల్దార్ తో పూర్తిగా వివరాలను సేకరించా మన్నారు అయితే ప్రస్తుతం స్థానిక యువకులు పాఠశాల ఇక్కడ ఏర్పాటు చేయమనడం సమంజసం అయినప్పటికీని సాధ్యం కాంది ఎలా చేయగలుగు తామని ఎదురు ప్రశ్నించారు ఇప్పటికే డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో గల 100 ఎకరాల్లో పేదలకు ఇండ్ల నిర్మాణం నిర్మాణం ఇండ్ల నిర్మాణం పోను గ్రీన్ ఫీల్డ్ క్రీడా స్టేడియం తో పాటు అప్పటి పాలకులు వివిధ సంఘాలకు ప్రార్థన స్థలాలకు, పోలీస్ స్టేషన్, ఎక్సైజ్,ఫైర్ స్టేషన్,మైనారిటీ రెసిడెన్షియల్ స్కూలుకు బంజారా భవన్,కోర్టు భవనం తదితర వాటికి కేటాయించినట్లు తెలిసిందని అన్నారు అయితే ప్రస్తుతం అక్కడ ఎలాంటి నిర్మాణాలు జరగడం లేదు సాంక్షన్ రాలేదు ఆ స్థలాన్ని ఇటు కేటాయించాలని కోరడం ఈ సాధ్యాఅసాధ్యాలపై స్థానికులు పునరాలో చించుకోవాలని అన్నారు 30 ఎకరాల ప్రభుత్వ స్థలం లేదన్న స్పష్టతతోనే నియోజకవర్గంలో ఎక్కడో చోట నిర్మిస్తే తప్పేంటని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్లో స్థానికత స్థానికేతర కాకుండా విద్యార్థుల ప్రతిభ ఆధారంగానే ప్రవేశాలు ఉంటాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు అన్ని మండలాలు అన్ని గ్రామాలు తమకు ఒకటేనని అనవసరంగా విభేదాలు సృష్టించవద్దని ఖానాపూర్ పాత తాలూకా ప్రజల్ని ఎమ్మెల్యే బొజ్జుప టేల్ కోరారు.





## అంగన్వాడి విద్యార్థులకు

**వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ పలకల పంపిణీ**

**ఖానాపూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ పట్టణం లోని స్థానిక శివాజీ నగర్ అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగ న్వాడి బాట సందర్భంగా వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు పలకలు బలపాలు అందజేశారు ఈ కార్యక్ర మంలో అంగన్వాడి కే.విజయ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షు రాలు గోలి పద్మజ అక్షంతల భార్గవి పిల్లల తల్లిదండ్రులు ఆయా పాల్గొన్నారు

## ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి మొదటి విడతలో 86 ఇందిరమ్మ ఇళ్లు



**ఖానాపూర్ , జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ పట్టణం లో 12 వార్డులకు కు సంబదించి ఎంఎల్ఏ వెడ్మా బొజ్జు పటేల్ చేతుల మీదుగా 86 మంది లబ్దిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు అందించడం జరిగింది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ మండల్ అధ్యక్షులు దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ తాజా మాజీ మున్సిపాల్ చైర్మన్ రాజురా సత్యం షబ్బీర్ పాషా,సలీం ఖాన్, షౌకత్ పాషా, కావాలి సంతోష్ అమానుల్లా ఖాన్, పరిమి షురేష్, కిషోర్ నాయక్,జన్నారపు శంకర్,కుర్మా శ్రీను, తోట సత్యం, జహీర్,మడిగెల గంగాధర్, మదిరే సత్యనారాయణ మస్కాపూర్ భూమి అశోక్,మిర్జా బేగ్, శెట్టి శ్యామ్, మేడమ్మెల్లి రాజు జంగిలి శంకర్, ఆసిఫ్ అలీ ,కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు



**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాబీ తాందూర్ మండలం నీలయపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక ఉద్యమంలో పోరాటాలు కొనసాగించారని భూమి కోసం భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించాలని దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని ప్రత్యేక రాష్ట్రాలు విభజన కోసం పనిచేశారని ఆయన అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిర్యాల జిల్లా 4వ మహాసభలను ఈనెల 21న బహిరంగ సభ 22న ప్రతినిధుల సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మంచిర్యాల పట్టణానికి వచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

**సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది.**

ఎల్ల గోపాల్ గ్రామ కార్యదర్శిగా. ఊరడి లచ్చన్న సహాయ కార్యదర్శిగా. శ్రీనివాస్ కోశాధికారిగా కౌన్సిల్ సభ్యులుగా. బొంతల భూమయ్య. కోయ పోచన్న. మేడి గణేష్. ఊరడి రవి. విగ్నేష్. రాజేష్. రా మెల్ల లక్ష్మి గార్లను ఎన్నుకోవడం జరిగినది.

# సిపిఐ నూతన కమిటీ ఎన్నిక



బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులు.మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి. బ్యాంకుల ద్వారా పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్యతరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తక్షణమే నిరుపేద రైతు లందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక**

జై నేని లక్ష్మి కార్యదర్శిగా పెరుగు శ్యాం కుమార్ సహాయ కార్యదర్శిగా బింగి సురేష్ కోశాధికారిగా ఎన్నిక చేయడం జరిగినది. కౌన్సిల్ సభ్యులుగా జంగాపల్లి చిన్నక్క. పూల వేణి సత్తమ్మ. బోర్లా కుంట దుర్గయ్య. సుంకరి శ్రీలత. సుంకరి భాగ్య. పూల వేణి శ్రీనివాస్. జంగంపల్లి రాజమణి. సోయం గంగక్క. జై నేని అంజలి. సుంకరి ప్రమీలత. ఎన్నుకోవడం జరిగినది.

# రాసి మెట్ట ఆశ్రమోన్నత పాఠశాలలో హరితహారం



జైనూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని రాసి మెట్ట బాలికల అశ్రమోన్నత పాఠశాలలో బుధవారం హరితర కార్యక్రమంలో భాగంగా పాఠ శాల ఆవరణలో హెచ్ఎం ఉపాధ్యాయులు మొక్కలు నాటా రు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ నాటిన మొక్కలను పరిర క్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి ఉయిక శంకర్, విజేందర్ గణపత్, గజానంద్, సరిత పాల్గొన్నారు.

# వ్యాధుల నిర్మూలనకే వైద్య శిబిరాలు

*సబ్ యూనిట్ అధికారి గణేష్ జాదవ్*




జైనూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రజల కుండ వైద్య ఉద్యోగులు ముందస్తుగా గ్రామాల్లో వైద్య శిబిరాలను ప్రారంభించారు. బుధవారం మండలంలోని గూడమామడ, గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి గణేష్ జాదవ్ హెచ్ఈఓ రమేష్ జా దవ్ పాల్గొని మాట్లాడుతూ కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు గ్రామాల్లో వ్యాధులు ప్రబలితే నిర్లక్ష్యం చేయకుండా ఆశా వర్గాలు తక్షణమే సమాచారం అందించాలని వారు కోరారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ సూపర్వైజర్ ఉమారాణి, మనోరమ హెల్త్ అసిస్టెంట్లు పెందూర్ భరత్, ఏందెములు ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందజేస్తాం

*జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్*
*కానిస్టేబుల్ అంత్యక్రియలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ*
*అనారోగ్య సమస్యలతో మృతి చెందిన సీనియర్ కానిస్టేబుల్ ఎం.నాగేశ్వరరావు*
*పూలతో పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్పీ*
*తక్షణ సహాయార్థం 30 వేల రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందజేత*



ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి): బాధిత కుటుంబానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ తెలిపారు. ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో బుదవా రం ఉదయం 4 గంటలకు వి ధులలో ఉంటూ తుది శ్వాస విడిచిన కానిస్టేబుల్ ఎం నాగే శ్వరరావు అంత్రక్రియలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ పా ల్గొన్నారు. కానిస్టేబుల్ ఎం నా గేశ్వరరావు 1990 సం" బ్యాచ్ కు సంబంధించిన వ్యక్తి, గత మూడు సంవత్సరములుగా ప క్షవాతంతో బాధపడుతూ ఇ చ్చోడ పోలీస్ స్టేషన్ లో విధు లు నిర్వహిస్తున్నారు. ఏం నాగే శ్వరరావు స్వస్థలం బజార్ హ త్నూర్ మండలం జాతర్ల గ్రా మం, బుధవారం స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియలలో జిల్లా ఎస్పీ సిబ్బందితో సహా పాల్గొని పుష్పగుచ్ఛంతో, పార్థివ దేహానికి నివాళులర్పించారు. తదు పరి బజార్ హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి సిబ్బంది విధులను అడిగి తెలుసుకు న్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘికకార్య కలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ ఉండా లని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలను మెరు గుపరుచు కోవాలని తెలిపారు. రానున్న పంచాయతీ ఎలక్షన్‌లో అప్ర మత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూ చించారు. ప్రజలతో నిజాయితీగా వ్యవ హరించిన ప్పుడు పోలీసు వ్యవస్థా యొక్క కీర్తి ప్రతిష్టలు పెంపొం దించబడ తాయని సూచించారు. ఈ కా ర్యక్రమంలో బోథ్ సీఐ ఏ వెంక టేశ్వరరావు, ఇచ్చోడ సీఐ బం దారి రాజు, బజార్ హత్నూర్ ఎస్సై సంజయ్ కుమార్, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.





# దేశాభివృద్ధికి మోదీ పాటుపడుతున్నారు



బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): దేశ ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని బీజేపీ తాండూర్ మండ లాధ్యక్షుడు భరత్ కుమార్ అన్నారు. దేశ రక్షణ, ఆర్థిక అభివృద్ధి, ధర్మ పరిరక్షణతో పాటు దేశాభివృద్ధికి ప్రధాని పాటుపడుతున్నారని పేర్కొన్నారు, ఈ యొక్క కార్యక్ర మానికి ముఖ్య అతిథి శ్రీ కోయల హేమాజి పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు ఇందులో భాగంగా రాష్ట్ర జిల్లా మండల వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,జిల్లా ఉపాధ్యక్షులు ఫుడ్ కార్పొరేషన్ మెంబర్ పులగం తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు సీనియర్ నాయకులు చిలువేరి శేషగిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ రామగాని మహిధర్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి ఉపాధ్యక్షులు కొండు రవి రేవెల్లి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ శక్తి కేంద్రం మండల ప్రభరి సిద్ధం మల్లేష్ మండల బీజేయం అధ్యక్షులు మామిడి విగ్నేష్ సీనియర్ నాయకులు తుపాకుల చంద్రయ్య బూత్ అధ్యక్షులు ధర్మరాజుల రమేష్ ఎలిగేటి నరేష్ పొన్నూరు కృష్ణ మండల కార్యవర్గ సభ్యులు నాగభూషణ్ నరేష్ రాహుల్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



# భవిష్యత్ తరానికి బీమా తప్పనిసరి

*శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ఒకే రోజు 3 భీమా క్లెయిమ్‌ల చెల్లింపులు:జోన్ డీజీఎం సురేష్ వెల్లడి*

ఖానాపూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): భవిష్యత్ తరానికి భీమ తప్పనిసరని నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కంపెనీలో పాలసీలు కట్టి దురదృష్టవశాత్తు ఇటీవల మరణించిన వారి నామినీలకు భీమా క్లెయిమ్ చెక్కులను బుధవారం అందజేశారు. నిర్మల్ జిల్లా మామడ మండలం సాంగ్వి 2 పాలసీలు, ఖానాపూర్ మండల గ్రామాలకు చెందిన ముగ్గురు పాలసీదారులు దురదృష్టవశాత్తు మరణించడంతో కుటుంబ సంబంధిత నామినీలకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కులను పాలసీ నామినీయులైన షేక్ రహనిస బేగం (సాంగ్వి) – 9,లక్షల 1, వేయి 250 బికినూరి యమునేశ్వర్ శాంతినగర్ ఖానాపూర్ 5లక్షల 64వేలు రూపాయల చెక్కు, బి అజయ్ (సాంగ్వి) 2లక్షల 65వేలు వారసులకు చెక్కులుపంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జోన్ డీజీఎం సురేష్ ఖానాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజుర సత్యం డి.ఎం. రవి బ్రాంచ్ మేనేజర్ పి వినోదకుమార్ తాజా మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్ పర్మి సురేష్, తోట సత్యం ఏఎస్ఐ షాఫీయోద్దీన్, సిహెచ్ బెంట్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్స్ కత్తుల పురం, సుధాకర్, నల్ల దేవేందర్, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

*షీ టీం డెకాయ్ ఆపరేషన్‌తో కామాంధుడి అరెస్ట్!*
*మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమ*



బెల్లంపల్లి, , జూన్ 18 (ప్రజాజ్యోతి): మెడికల్ కాలేజీ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ఒక చికెన్ సెంటర్ ఉద్యోగిని మంచిర్యాల షీ టీమ్ చాకచక్యంగా పట్టుకుంది. రహస్య సమాచారం అందుకున్న షీ టీమ్, పక్కా ప్రణాళికతో డెకాయ్ ఆపరేషన్ నిర్వహిoచి, నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే: మంచిర్యాల జిల్లా కాలేజీ రోడ్డులో ఉన్న ఒక చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్న వ్యక్తి, మెడికల్ కాలేజీ విద్యార్థినులు కాలేజీకి వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు తన ప్యాంట్ విప్పి ప్రైవేట్ పార్ట్స్ చూపుతూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని షీ టీమ్‌కు సమాచారం అందింది. వారి తల్లిద oడ్రుల నుండి అందిన ఫిర్యాదుకు వెంటనే స్పందించిన మంచిర్యాల షీటీం ఎస్సై హైమ తన షిటీం బృందంతో షీ టీమ్ డెకాయ్ ఆపరేషన్: పక్కా ప్రణాళికతో పట్టివేత అందిన సమాచారం ఆధారంగా షీ టీమ్ తక్షణమే రంగంలోకి దిగింది. నిందితుడిని పట్టుకునేందుకు ఒక డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా షీ టీమ్ సభ్యులు సాదా దుస్తులలో ఆ ప్రాంతంలో నిఘా పెట్టారు. షి టీమ్ ఎస్.ఐ. వి.హైమ తో కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి, శ్రీలత ఈ డెకాయ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అనుమానితుడి కదలికలను నిశితంగా పరిశీలించిన తర్వాత, అతను విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని గుర్తించారు. సరైన సమయం చూసి, షీ టీమ్ అతన్ని అదుపులోకి తీసుకుంది. అరెస్ట్, కేసు నమోదు, భద్రతకు భరోసా నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, అతను తన నేరాన్ని అంగీకరించాడు. అతనిపై తక్షణమే కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ ఘటనతో విద్యార్థినులలో నెలకొన్న భయం తొలగిపోయి, భద్రతపై వారికి మరింత భరోసా లభించింది. మహిళలు, యువతులు, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా షీ టీమ్ నిరంతరం నిఘా పెడుతుందని పోలీసులు స్పష్టం చేశారు. ఏదైనా వేధింపులకు గురైనట్లయితే వెంటనే షీ టీమ్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

# గిరిజన గ్రామాలలో వసతులు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా గుంజాల గ్రామం లో ఏర్పాటు చేసిన క్యాంప్ లో దరఖాస్తులు పిఎం -జన్ మాన్ జాబ్ కార్డులు 8, పెన్షన్ 37 ఆ ధార్ కార్డు 14 ,జన్ధన్ బ్యాం కు అకౌంట్. 7, రేషన్ కార్డు 15, ఇందిరమ్మ ఇళ్లు. 6మెడికల్ చె కప్ 45 చికెన్ సెల్ చేకప్ 45, రైతు సదస్సులు, పీఎం జన్మన్ లో దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.గతంలో పహాని ఉం డేదని, దీనితో లోన్ వచ్చేదని, అది ధరణి వచ్చిన తర్వాత పహాని వ్యవస్థ పోయిందని, ఇ ప్పుడు భూ భారతి పోర్టల్ లో మళ్ళీ పహాని వ్యవస్థను తీసు కురావడం జరిగిందని క్రాఫ్ లోన్ లో తీసుకోవడానికి ఆస్కా రం ఉందన్నారు.చాలా మందికి ఆధార్ కార్డులు లేవని, పిల్లల కు ఆధార్, క్యాస్ట్ ఇన్కమ్, సర్టి ఫికెట్లు ఉంటే మీరు ఎక్కడికి వెళ్ళినా చదువుకోవచ్చు, అ క్కడ ఇవి డాక్యుమెంట్స్ అవ సరం ఉంటుందన్నారు. బాల ఆధార్ 5 సంవత్సరాల పిల్ల లకు ఆధార్ ఇక్కడే జనరేట్ చేయడం జరుగుతుందని, త ల్లి దండ్రులు వారి ఫోను కు మె సేజ్ వస్తుందని, 72 గంటల తర్వాత ఆధార్ ఆన్ లైన్లో డౌ న్లోడ్ చేసుకోవచ్చని ఈ విష యం అంగన్వాడీ టీచర్స్ కూ డా చెప్పడం జరిగిందని వారి తో సమన్వయం చేసుకోవాలని అన్నారు.ఒకవేళ ఆన్ లైన్ లో రాకపోతే మీసేవ లో డౌన్ లోడ్ చేసుకోవచ్చన్నారు.జిల్లా వ్యాప్తంగా పీఎం జన్మాన్ డీఏ- జిగువా పథకాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డం జరుగుతుందన్నారు. గ్రామాల్లో జూన్ 15 నుండి జూన్ 30 వరకు జన్మాన్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో ఉన్న స మస్యలు పరిష్కరించడానికి దరఖాస్తులు స్వీకరించి కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గిరిజనులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల్లో వంద శాతం లబ్ధిదారుల న మోదు లక్ష్యం, గిరిజనులు సామాజికంగా వెనుకబడిన వర్గా ల సాధికారత దిశగా కీలక అ



డుగుగా, జిల్లా యంత్రాంగం ఈ నెల 30 వరకు ఆయా గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరిం చడం, జన్మాన్ క్యాంప్ లో వై ద్య శాఖ ద్వారా గ్రామస్తులకు టెస్ట్ లు నిర్వహించి వ్యాధుల నివారణకు ఈ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడు తుం దని, గ్రామస్తులు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. పీ ఎం జన్మాన్ పథకం ద్వారా గి రిజన గ్రామాలలో ఇళ్లు, తాగు నీరు, విద్య, ఆరోగ్యం, రహదా రులు వంటి ప్రాథమిక మౌలిక వసతులు నిబంధనలను అం దించడంపై దృష్టి సారించింది. దీనికి తోడుగా డీఏ-జిగువా ప థకం సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధి జీవనోపాధి అవ కాశాల ద్వారా వెనుకబడిన వ ర్గాలను సాధికారత దిశగా నడి పించనుందని అన్నారు. ఈ క్యాంప్ లో జిల్లా అధికారులు, గిరిజన సంక్షేమ అధికా రులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయ సంఘాల సభ్యులు, ఆశా వర్కర్లు, పీసా కార్మికులు, పంచా యితీ కార్యదర్శులు, గ్రామ సం ఘాలు (విఓఎస్ ), బ్లాక్ డెవ లప్మెంట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లు (ఎపిఎంఎస్) కీలక పాత్ర పో షించాలన్నారు. అలాగే లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ కార్డు, జనధన్ ఖాతా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డ్, బీమా సౌకర్యాలు ఇతర పథకాల పై వివరాలు అందించి, ఎలా లబ్ధి పొందాలో సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.గిరిజన ప్రాంతాలను ఆత్మనిర్భరంగా, ఉజ్వలంగా మార్చే లక్ష్యం తో, ఈ అవగాహన ప్రచారం ప్రభుత్వం యొక్క సమగ్ర అభివృద్ధి, న్యాయం , ఐక్యత పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వచ్చే రెండు నెలలు రెవెన్యూ శాఖకు అత్యంత కీలకమైనవని భూ సమస్యల పరిష్కారానికి గడువుగా నిర్ణయించిన ఆగస్టు 15నాటికి న్యాయబద్ధమైన అన్ని దరఖాస్తులను పరిష్క రించాలని సూచించారు. భూ సమస్య లను పరిష్కరి స్తూ సంక్షేమం అభివృద్ధి పథ కాలను ప్రజలకు చేరవేయాల ని, ప్రభుత్వం రూపొందించిన పథకాలను అమలు చేసి అర్హు లైన ప్రతి ఒక్కరికి అందించే వి ధంగా చర్యలు చేప ట్టాలని అన్నారు.ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ నలంద ప్రియ, సం బంధిత అధికారులు పాల్గొన్నారు.



## అన్నదానం కొరకు స్టీల్ ప్లేట్స్ వితరణ

బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం కొరకు దాత దండె వింధ్య-రాజేష్ దంపతులు (వినర్వ కేఫ్, బెల్లంపల్లి) 150 స్టీల్ ప్లేట్స్ అందించారు వారిని అభినందుస్తు జనహిత సేవా సమితి తరుపున వారికి మెమోంటో, ప్రశంసా పత్రం అందించి శాలువా తో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు చిరంజి సత్యనారాయణ, పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



నార్నూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి అని ప్రధానోపాధ్యాయులు చంద్రకళ అన్నారు బుధవారం బడిబాట భాగంగా విజయనగర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ పిల్లలను బడిలో చేర్పించుకున్నారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటు వంటి సౌకర్యాలు మౌలిక సదు పాయా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులచే పాఠశాలలో బోధిన, తెలుగు ఇంగ్లీష్ మీడియం కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ దీటుగా నిలుస్తున్నాయని ప్రభుత్వ పాఠశా లలు ఉచితంగా దుస్తులు పుస్తకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్నాథ్ తదితరులు ఉన్నారు.

## లింగాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించిన వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్



కడెం, జూన్ 18 (ప్రజాజ్యోతి): మండలం లోని లింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మేధా చారిటబుల్ ట్రస్ట్ అధికారి జేసన్ రాయ్, వందేమాతరం ఫౌండే షన్ చైర్మన్ రవీందర్ సందర్శిం చారు.విద్యార్థులు,ఉపాధ్యాయులతో మాట్లాడారు.ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులకు మెళకువలు నేర్పించారు. క్రమశిక్షణ, పాఠశాల ప రిశుభ్రత, గురువుల పట్ల గౌరవంగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తరగతి గదిలో అర్థవంత మైన బోధన అందించాలని, బోధనలో విద్యార్థులను భాగ స్వామ్యం చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ను పాఠశాల తరుపున శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకట రమణ, మేధా చారిటబుల్ ట్రస్ట్ బృందం, పాఠశాల విద్యార్థు లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

- ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కలిగి ఉండాలి
- బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్

బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు ఈరోజు కాల్ టెక్స్ పై ఓవర్ బ్రిడ్జి మీద కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియం త్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే విధంగా వినూత్న ప్రయత్నం చేశారు. బెల్లంపల్లి 2 టౌన్ ఏఎస్ఐ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పంట రుణాలు సకాలంలో మంజూరు చేయాలి

మొదటి పేజీ తరువాయి...





అమలులో బ్యాంకులు సానుకూలంగా వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో మెప్మా ద్వారా, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలుగా కిరాణ దుకాణాలు, బ్యూటీ పార్లర్, పెయింటింగ్ వంటి రంగాల కోసం అవసరమైన రుణాలను సులభంగా మంజూరు చేయాలని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ వంటి పథకాల్లో బ్యాంకులు భాగస్వామ్యం కావాలన్నారు. పంట రుణాల వడ్డీలు చెల్లించి రైతులు రినివల్ చేయుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్, శాసన సభ్యులు కలిసి వార్షిక ఋణ ప్రణాళిక 2025- 26ను విడుదల చేశారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి రూ.4,70,674.3 కోట్లు, విద్య, గృహ, ఆరోగ్య రంగాలకు రూ.1,13,257.99 కోట్లు రుణంగా పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని కలెక్టర్ తెలిపారు. పశుపోషణ, కోల్డ్ స్టోరేజీ, పంటల నిల్వ వంటి వ్యవసాయ ఆధారిత రంగాలకు, మహిళా సంఘాలకు ప్రత్యేక రుణ ప్రోత్సాహకాలు, ఎంఎస్ఎంఈలకు నిధుల సమకూర్పుతో పాటు స్టార్టప్లకు మద్దతు ఇవ్వనున్నట్లు వివరించారు. డిజిటల్ లావాదేవీల పెంపు కోసం ఆటోమేషన్ వంటి చర్యలకు బ్యాంకులు సహకరించాలన్నారు. ఎస్ఎల్బీసీ, డిఎల్బీసీ, బిఎల్బీసీ స్థాయిల్లో సమీక్షలు జరిపి బ్యాంకులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం బ్యాంకుల వారీగా లక్ష్యం, పురోగతి తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మల్, ముధోల్, ఖానాపూర్ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి, రామారావ్ పటేల్, వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఎల్డీఎం రాంగోపాల్, బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మొదటి సారిగా అభయ మైటాక్సీ ఇస్ సేఫ్

*ప్రయాణికుల ధన, మాన, ప్రాణాలు, భద్రతే ముఖ్యం*
*ఇప్పటివరకు దాదాపు 3232 ఆటోల రిజిస్ట్రేషన్ పూ ర్తి*
*ఆటో డ్రైవర్లు, యజమానులు రూ.350 రిజిస్ట్రేషన్,*
*సంవత్సరం వరకు రూ 1 లక్ష ప్రమాద బీమా వర్తింపు*
*జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్*








**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ప్రయాణికుల భద్రత రక్షణ ధ్యే యంగా ఆదిలాబాద్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా ప్రజల రవాణాకు అతిముఖ్యంగా ఉండే ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్ర మాన్ని జిల్లాలో లాంచనంగా బుధవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ రానున్నది విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో యువతులు. మ హిళలు, ప్రయాణికులు భద్రత చర్యలలో భాగంగా జిల్లాలోని ఇప్పటివరకు 3232 ఆటోలలో అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ రి జిస్ట్రేషన్ పూర్తి చేసుకొని ఆటోలలో ముందు భాగంలో, వెను క భాగములో క్యూఆర్ కోడ్, జిల్లా ప్రత్యేక నంబరు కలిగిన పోస్టర్ అతికించాలని, లోపలి భాగంలో ఆటో డ్రైవర్ వివరా లు, క్యూఆర్ కోడ్ ఆదిలాబాద్ ఆటో రిజిస్ట్రేషన్ నెంబర్ కనబ డే విధంగా తగు పోస్టర్లను శా శ్వతంగా అతికించడం జరుగు తుందని అన్నారు. దీని ద్వారా ప్రయాణికులు ఎక్కిన వెంటనే క్యూ ఆర్ కోడ్ కనబడుతుంద ని, దానిని స్కాన్ చేసిన తర్వా త, ప్రయాణికులకు ఒక వెబ్ అప్లికేషన్ లోకి వెళ్తుందని, అం దులో మొబైల్ నంబర్ ఎంటర్ చేసిన తర్వాత, వారికి మూడు భద్రత ఆప్షన్లు కనబడతాయి అని పేర్కొన్నారు.ట్రాక్ మై లొకే షన్, ఎమర్జెన్సీ కాల్,కంప్లైంట్, మహిళలు ఎలాంటి అత్యవస ర సమయంలోనైనా ట్రాక్ మై లొకేషన్ అనే ఆప్షన్ను ఎంచుకున్నట్లయితే కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయబడి ఉన్నందున కమాం డ్ కంట్రోల్ సెంటర్ నుండి త మకు వెంటనే ఫోన్ ద్వారా స మాచారం తెలుసుకుంటారు. లేనియెడల మీ ఫోన్ను ట్రాక్ చేయడం జరుగుతుందని తెలి పారు. రెండవ ఆప్షన్ ఎమర్జె న్సీ కాల్ ఆప్షన్ ఎంచుకున్న త ర్వాత వెంటనే డయల్ 100 నుండి మీకు ఫోన్ కాల్ వస్తుం దని తెలిపారు. మూడవ ఆప్ష న్ ఎంచుకున్న తర్వాత మీకు ఎలాంటి ఫిర్యాదు నైనా సమర్పించవచ్చని తెలిపారు. ఎ లాంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా గమ్య స్థానాలు చే రుతున్న ప్రయాణికులు ఆటోలకు రేటింగ్ కల్పించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఆటోల లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా, ఉత్తమ రేటింగ్ కలిగిన ఆటోల డ్రైవర్లను యజమానులకు అవార్డులను అందించి ప్రోత్స హించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉన్నతాధికారులు కలిసి మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్య క్రమ పోస్టర్ను విడుదల చేసి ప్రారంభించారు. ప్రజలు ఆటో ల లో టాక్సీ ల లో ఎవరైనా వ స్తువులను, బ్యాగులను బంగా రు ఆభరణాలను మరిచి పోయిన ఎడల మీకు సులువుగా లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఆటోల లో ఎలాంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన వెంటనే డయల్ హండ్రెడ్ కు సమాచా రం అందించి సామాజిక బాధ్య తను కలిగి ఉండాలని తెలిపా రు. ఈ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ లో పాల్గొన్నటువంటిఆటో డ్రైవర్లు యజమానులకు 350 రూపాయలు చెల్లించిన తర్వా త ఒక సంవత్సరం పాటు లక్ష రూపాయల ప్రమాద బీమా వ ర్తిస్తుందని తెలిపారు. ఆటోలు, టాక్సీలు దొంగతనానికి గురైన ప్పుడు వెంటనే సీసీటీవీ కెమెరాల ఆధారంగా కనుక్కునే సౌ లభ్యం పోలీస్ యంత్రాంగానికి ఉంటుందని తెలిపారు. నేరాల నియంత్రణకు, నేరాల అదుపు నకు ప్రతి ఒక్కరూ అభయ మై టాక్సీ ఇస్ సేఫ్ అనే కార్యక్ర మంలో పాల్గొనాలని జిల్లా ఎ స్పీ పిలుపునిచ్చారు. చివరగా జిల్లా ఎస్పీ స్వయంగా ఆటో వద్దకు వెళ్లి అభయ మై టాక్సీ ఇస్ సేఫ్లి పోస్టర్ను ఆటోకు అ తికించి జెండా ఊపి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ కా ర్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కు మార్, పట్టణ ఇన్స్పెక్టర్లు బి సునీల్ కుమార్, సిహెచ్ కరు ణాకర్ రావు, ఎస్ఐలు ముజా హిద్, అశోక్, మహేందర్, దేవేందర్, ట్రాఫిక్ పోలీసు సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# మహిళ భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా ప్రయత్నం

- **ఆరుగురి అరెస్ట్**
- **నకిలీ పత్రాల సృష్టించి మహి ళను బెదిరించిన నిందితులు**
- **భూ ఆక్రమణలకు ప్రయత్నించే వారిని ఉక్కు పాదంతో అణిచి వేస్తాం**
- **అదిలాబాద్ రూరల్ సీఐ కె.ఫణిధర్**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఓ మహిళను నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాకు చేసిన ఆరుగురుని అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐ ఏ పణిదర్ తెలిపారు. నకిలీ ప త్రాలు సృష్టించి మహిళను బె దిరించారని 15 మందిపై ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయగా అం దులో నుండి ఆరుగురుని అరె స్టు చేసి రిమాండ్ కు తర లించ డం జరిగిందని పేర్కొన్నారు. భూ ఆక్రమణలకు ప్రయత్నిం చే వారిని ఉక్కు పాదంతో అని చి వేస్తామని, బాధితులను బె దిరించి భూములను కబ్జా చేసే మూటను అరెస్టు చేసి రి మాం డ్ చేశామన్నారు.

**వివరాలు ఇలా ఉన్నాయి.**

1979 సంవత్సరంలో గడ్డం యాదవ రావు అనే వ్యక్తికి సం బంధించిన అనుకుంట గ్రామం లోని సర్వే నెంబర్ 7/1 లోని ఐదు ఎకరాల 10 గుంటల స్థలాన్ని కళావతి బాయి అనే మ హిళ కొనుగోలు చేసిందని, తదుపరి కళావతి బాయి 2020 సంవత్సరంలో తన వదిన అ యినా గైదానిలతా వామన్ రా వుకు అమ్మిందని, ఈ స్థలాన్ని ఎలాగైనా కొట్టేయాలని దురు ద్దేశంతో ఆదిలాబాద్ లోని ము గ్గురు వ్యక్తులు వారి బినామీల సహకారంతో నకిలీ పత్రాలు సృష్టించి,యాదవరావు వార సుల ద్వారా అట్టి భూమిని కొ నుగోలు చేసినట్టు సేల్ అగ్రి మెంట్ దస్తా వేజులు తయారు చేసి బాధితురాలని బెదిరించి స్థలం నుండి వెళ్లగొట్టాలని ప్రయత్నం చేశారు. ఈ సంద ర్భంలో బాధితురాలు గైదాని లతా వామన్ రావు ఆదిలాబా ద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు తన భూమి నందు అక్రమంగా పత్రాలు సృష్టించి తనను వేధి స్తున్నాడని భూమి నుండి వెళ్ల గొట్టడానికి ప్రయత్నం చేస్తు న్నాడని ఫిర్యాదు మేరకు ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 195/25 తో కేసు నమోదు చేసి విచా రించడం జరుగుతుందని, ఆ దిలాబాద్ రూరల్ సీఐ కె ఫణి దర్ తెలిపారు.

**కేసు నమోదు అయి అరెస్టు అయిన వారి వివరాలు**

సయ్యద్ సాజిద్ ఏ సాజిజుద్దీ న్, మసూద్ నగర్ అదిలాబా ద్. (అరెస్టు) 2) వకులభరణం ఆదినాథ్, శాంతినగర్ ఆదిలా బాద్. (అరెస్టు), మహమ్మద్ ముజాహిద్ ఏ పత్తి ముజ్జు (పరారీ) ఈ ముగ్గురు ప్రధాన నిందితులు వీరికి బినామీ లు గా వ్యవహరించిన మిగిలిన ఆ రుగురు చింతకుంట్ల సురేష్, బృందావన్ కాలనీ ఆదిలా బాద్ (అరెస్టు) సోంజోకి మో హన్ లాల్, కిషన్, వయస్సు 52 సంవత్సరాలు, కులం మ హర్, ప్రాంతం: శివఘాట్, గ్రా మం వ్యవసాయం (అరెస్టు షేక్ వహీద్, యూసుఫ్, వయస్సు: 42 సంవత్సరాలు, కులం: ము స్లిం, శాంతి నగర్, ఆదిలాబాద్ (అరెస్ట్) సయ్యద్ యాహియా, S/O సయ్యద్ ఇబ్రహీం, వయ స్సు: 36 సంవత్సరాలు.కులం: ముస్లిం. వృత్తి: వ్యాపారం, S/O బొక్కల్గూడ, ఆదిలాబాద్. (అరెస్టు)ఎ-8: షేక్ అబిద్ షేక్ నూర్, షేక్ నూర్ చంద్ (పరా రీ)అదేవిధంగా మొదటిగా అ మ్మిన వ్యక్తి గడ్డం యాదవ్ వా రసుల సహకరించిన కారణం గా వారి వారసులైన ఏడుగురి పై కేసు నమోదు చేసినట్లు వి చారణ జరుపు కున్నట్లు తెలి పారు.

**పూర్తి వివరాలు**

ఏ-9: పార్వతీబాయి గడ్డంవర్ (పరారీలో) ఏ-10: గడ్డం ప్ర శాంత్ (పరారీలో)ఏ తనూజ నందకుమార్ దేశ్ పాండే (ప రారీలో)ఏ -శోభా వినాయక్ కు లకర్ణి (పరారీలో) గడ్డంవర్ రా మారావు (పరారీలో) ఏ. ల లితా సుభాష్ లాంబే (పరా రీ లో)ఏ-15: దేశ్ పాండే సునీత (పరారీలో) ఉన్నారని తెలిపా రు.

# ఇంచార్జి మంత్రిని కలిసి శుభా కాంక్షలు తెలిపిన కంది శ్రీని వాసరెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితు లైన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. మం త్రిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జి ల్లా లో పార్టీకి రాజకీయాలకు సంబంధించి పలు విషయాల పై చర్చించారు.

**మంత్రి వివేక్ వెంకటస్వామిని**

ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కించుకు ని తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మం చిర్యాల జిల్లా చెన్నూరు కు చెం దిన గడ్డం వివేక్ వెంకటస్వా మిని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసారు. పూల బొకే అందించి అభినందనలు తెలి పి శాలువాతో సత్కరించారు. ఉమ్మడి జిల్లా రాజకీయ స్థితిగ తులపై చర్చించారు.



# చెరువుల్లో మట్టి దోపిడీ


**చెరువులే లక్ష్యంగా అక్రమార్కుల తవ్వకాలు**
**మంత్రి ఆదేశాలున్నా అధికారులు భేఖాతరు**



**ప్రజాజ్యోతి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** అక్రమ ఇసుక రవాణా, మట్టి తవ్వకాలు నిర్వహించే అక్రమార్కులపై కఠిన చర్యలు చేపడతామని బహిరంగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హెచ్చరించినా, పలువురు అధికారపార్టీ నాయకులే మంత్రి ఆదేశాలను లెక్క చేయకుండా గత కొద్ది రోజులుగా చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. చెన్నూరు మండలం ఆస్నాద్, సోమన్ పల్లి, పొన్నారం వంటి గ్రామాల్లో ఇరిగేషన్ అధికారుల సహకారంతో చెరువులనే లక్ష్యంగా చేసుకొని ఆస్నాద్ గ్రామానికి చెందిన పలువురు అధికారపార్టీ నాయకులు అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, సొమ్ము చేసుకుంటున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెరువుల్లో జేసీబీల ద్వారా తవ్వకాలు నిర్వహించే క్రమంలో సంబంధిత అధికారులకు సమాచారం అందించినా వారు స్పందించడం లేదని, అక్రమ తవ్వకాలపై విసుగు చెంది అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న గ్రామస్తుల పట్ల అధికారపార్టీ నాయకులు అక్రమార్కులతో కలిసి బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించి కట్టడి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినప్పటికీ, అధికారులు అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టకుండా వారికి కొమ్ము కాయడం సబబు కాదని, ఇప్పటికైనా చెరువుల్లో అక్రమంగా తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, జేసీబీలను సీజ్ చేయాలని లేని పక్షంలో బహిరంగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన వాక్యాలపై ప్రజలు నమ్మకం కోల్పోయే అవకాశం ఉన్నదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పభుత్వ పథకాల లబ్ధి పొందాలి

**మురళీకృష్ణ, మున్సిపల్ కమీషనర్ చెన్నూరు**



ప్రజాజ్యోతి, **జూన్ 18 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలని చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహజ్యోతి పథకంలో భాగంగా 2వందల యూనిట్ల ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకంలో భాగంగా 5వందల రూపాయలకే సబ్సిడీ గ్యాసు సిలిండర్ పొందని వారు మున్సిపల్ కార్యాలయ పని వేళల్లో ప్రజాపాలన రసీదుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

# రైతులకు బాసటగా రైతు భరోసా

- వానాకాలం ప్రారంభానికి ముందే రూ.112.86 కోట్ల నిధుల జమ
- కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ జిల్లా ప్రతినిది, జూన్ 18 (ప్రజాజ్యోతి): వానాకాలం సీజన్‌కు ముందే రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం, రైతులకు బాసటగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. వానాకాలం 2025 సీజన్‌కు సంబంధించి నిర్మల్ జిల్లాలో మొత్తం రైతులు 1,86,400 గాను మంగళవారం నాటికీ డిబిటి ద్వారా విజయవంతంగా 1,33,135 మంది రైతులకు రూ.112.86 కోట్లు నిధులు నేరుగా రైతుల ఖాతాలో చేరినట్లు వివరించారు. రైతుల బ్యాంకు ఖాతాల వివరాలు రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేసినట్లు, మిగిలిన రైతుల ఖాతాల్లోనూ త్వరలోనే నిధులు జమ కాబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్ని ఎకరాలున్నా అన్ని ఎకరాలకు తగిన పెట్టుబడి సాయం అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టినట్లు వివరించారు. పెట్టుబడి భారం తగ్గించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పాదకత పెంపుకు ఈ పథకం ప్రభావవంతంగా ఉపయోగపడుతోందని చెప్పారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే నిధులు విడుదల కావడంతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ**



వాంకిడి, జూన్ 18 (ప్రజాజ్యోతి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని కోమటి గూడా, ఖమన, వెల్గి గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం భూమి పూజ చేసిన మండల అధ్యక్షులు నారాయణ అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ మాజీ వాంకిడి మండలసోషల్ మీడియా కన్వినర్ తిరుపతి,అధ్యక్షులు జీవన్,వాడై పండు, బెండర గ్రామ అధ్యక్షులు,కిషన్ మాజీ ఉప సర్పంచ్ పేంటు, ఖమన సెక్రటరీ పోషం,లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



**అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదోడి సంతింటి కళను సాకారం చేయడంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవర ణలో 86 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ధృవీకరణ పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని అన్నారు. నియోజకవర్గానికీ 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖానాపూర్ పట్టణ అభివృద్ధి పరిచేందుకు కోట్ల రూపాయలను మంజూరు చేసి, ప్రతి వార్డులో నీటి సదుపాయం, రోడ్లు, డ్రైనేజీలను నిర్మించామని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేశారరు. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

## సేవ్య నాయక్ తండ పంచాయతీని సందర్శించిన

**ఎంపీ ఓ రత్నాకర్ రావు**



ఖానాపూర్, జూన్ 18 (ప్రజాజ్యోతి): ఖానాపూర్ మండలం లోని సేవియా నాయక్ తండ గ్రామపంచాయతీ మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు బుధవారంసందర్శించారు ఈ సందర్భంగా పంచాయతీ రికార్డులను పరిశీలించి దృష్టిలో ఉంచు కొని గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకో వాలని గ్రామస్తులతో మాట్లాడారు గ్రామంలో గల నర్సరీ పల్లె వెలుగు పార్కులను సందర్శించారు ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుభ్రత పాటించడం ప్రజల వంతెనని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని రత్నాకర్ రావు సూచిం చారు.

## ముత్యాల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పూజలు



ఖానాపూర్ , జూన్ 18 (ప్రజాజ్యోతి): ఖానాపూర్ పట్టణ కేంద్రంలో నీ అంబేద్కర్ నగర్లో గల ముత్యాల పోచమ్మ ఆలయ వార్షికోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆలయ వార్షికోత్సవానికి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యాల పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలి

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షునికి వినతి**

బెల్లంపల్లి, జూన్ 18(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆసిఫాబాద్లో నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ సమావేశానికి బయలుదేరిన తరుణంలో తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టేం విష్ణు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి తాండూర్ మండల్ లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలని వినతి అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో తాండూరు మండల మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ తాండూరు మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద విద్యార్ధికి ఆర్థిక సాయం



చెన్నూరు, జూన్ 18 (ప్రజాజ్యోతి): మండలంలోని నారాయణ పూర్ బీఆర్ఎస్ నాయకుడు వెంకటేష్ గ్రామస్తులతో కలిసి దాతల నుండి సేకరించిన 10వేల రూపాయలు గ్రామంలోని నిరుపేద విద్యార్థి అయిన రంజిత్ కు అందజేశారు. గ్రామంలోని దుర్గం చిన్నక్క కిష్టయ్యల కుమారుడైన రంజిత్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా, అట్టి విషయాన్ని చెన్నూరు మండల మాజీ వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి ఇటీవలే 25వేల ఆర్థిక సాయం అందించారని, నేడు ఆయన మనవరాలు రియాన్స్ ద్వారా మరో 10వేలు సాయం అందించారని వెంకటేష్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా డాక్టర్ కావాలనే సంకల్పంతో చదువుల్లో రానిస్తున్న రంజిత్ కు ప్రతీ ఒక్కరూ అండగా ఉండి 9398028735 నెంబరుకు ఫోన్ పే ద్వారా తోచిన సాయం అందించి రంజిత్ ను ఆదుకోవాలని వెంకటేష్ కోరారు.

## విజయ హెల్తీ ఫుడ్స్ ద్వారా 22 రకాల మిల్లెట్ బిస్కెట్స్ తయారి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో హెల్తీ ఫుడ్స్ ద్వారా 22 రకాల మిల్లెట్ బిస్కెట్స్ తయారు చే యడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షీ షా తెలిపారు. జిల్లా కేంద్రం లోని విజయ హె ల్తీ ఫుడ్స్, గాంధీనగర్, వార్డ్ నెంబర్ 19 లో షుగర్, మైదా వాడని మిల్లెట్ బిస్కెట్స్ ,లడ్డు తయారీ యూనిట్ కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ యూ నిట్ ను ఈగ విజయలక్ష్మి, వీ రాంజనేయ స్వయం సహాయక సంఘం యొక్క సభ్యురాలు ఆద్వర్యంలో నిర్వహిఒచడం జరుగుతున్నదని ఆన్నారు. 22 రకాల మిల్లెట్ బిస్కెట్స్ ఏరక మైన ఆయిల్ వాడకుండా త యారు చేయడం , ఇందులో డ్రై ఫ్రూట్స్, పల్లి, నువ్వులు, సోయా గింజలు ఇతర మి ల్లె ట్స్ ను వాడడం జరుగుతుంద న్నారు. ప్రధానమంత్రి ఫార్మలై జేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసె సింగ్ ఎంటర్ప్రైస్ స్కీం క్రింద 60 లక్షల లోన్ తీసుకొని పది లక్షల సబ్సిడీతో ఈ యూనిట్ ప్రారంభించడం జరిగిందన్నా రు. మెప్మా సిబ్బంది సహకా రంతో ఈ యూనిట్ ను నూత న భవనం లోకి మార్చి వంద మంది స్వయం సహాయక సం ఘ సభ్యులకు ఉపాధి కల్పిం చడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ మిల్లెట్ బిస్కెట్ యూనిట్ లకు పలు అవార్డు లు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్, మెప్మా డిఎంసి, టీ ఎంసీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదలపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్ 18 (ప్రజాజ్యోతి):** జిల్లాలో వర్షాలు, వరదల వల్ల ప్రజలు ప్రాణాలు, ఆస్తులు కోల్పోకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఫ్లడ్ మాన్యువల్ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల నిర్వహణ కేవలం స్పందనకే పరిమితం కాకుండా, ప్రమాద నివారణ, తీవ్రత తగ్గింపు, పునరావాసం, పునర్నిర్మాణం దశల్లో ముందస్తుగా ప్రణాళికలు ఉండాలని సూచించారు. వర్షాకాలానికి ముందు నదులు, వాగులు, కుంటల లో నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేయాలని, పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలని, పాడైన రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని సూచించారు. రిజర్వాయర్ల గేట్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. కడెం, స్వర్ణ, గడ్డెన్న ప్రాజెక్టులు, గోదావరి పరివాహక గ్రామాల్లో నివసించే ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలనీ సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టుల నీటిమట్టాలను నిరంతరం గమనిస్తూ దిగువ గ్రామాలకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేయాలనీ చెప్పారు. అలానే మత్స్యకారులు, విద్యుత్ శాఖ, మీడియాకు సమగ్ర సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న బ్రిడ్జిలు, రహదారులను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశువులను భారీ వర్షాల సమయంలో మేతకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం మండలాల వారీగా వరద ప్రభావిత ప్రాంతాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓ రత్నాకళ్యాణి, రెవెన్యూ, విద్యుత్, ఫైర్, తదితరులు పాల్గొన్నారు.

# స్టాల్ ప్రారంభించిన కమిషనర్ తుంగపిండి రాజలింగు

**మందమర్రి , జూన్ 18(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ మున్సిపల్ కార్యాలయంలోనీ ఆవరణలో బుధవారం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు రిబ్బన్ కట్ చేసి స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు మాట్లాడుతూ నూరు రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ ఆవరణలో మెప్మా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన అలాగే అమ్మకాలను జరుపుతున్నట్లు తెలిపారు. మెప్మా స్వయం సహాయక సంఘాలు అధ్వర్యంలో తయారు చేసినటువంటి దేశీ నెయ్యి, పచ్చళ్ళు, మిఠాయిలు, వస్త్రాలు, మగ్గం వర్క్ మెటీరియల్, వేస్ట్ మెటీరియల్ తో చేసినటువంటి ఉత్పత్తులు, వెదురు బుట్టలు, వైరు బుట్టలు స్టాల్ లో ప్రదర్శించడం జరుగుతుందని అన్నారు. పట్టణ బ్యాంకు మేనేజర్లు మెప్మాకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజు, జూనియర్ అసిస్టెంట్ వసంత్, రాజ్ కుమార్, వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ లో న్యాప్కిన్ తయారీ కేంద్రం





### ఇక్కడి నుండి జిల్లాలో అన్ని పాటశాలల కు పంపిణీ సానిటరీ నాప్కిన్ ప్యాడ్స్ తయారీ యూనిట్‌కు ప్రారంభోత్సవం: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శా నిటరీ నాప్కిన్స్ తయారీ కేంద్ర ము ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపా రు. ఇక్కడి నుండే జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ శానిటరీ జ్ఞాపకం సరఫరా చేయడం జరుగుతుందని ఆ యన పేర్కొన్నారు.పాత ము న్సిపల్ కార్యాలయం పరిధిలో కమర్షియల్ కాంప్లెక్స్ షాప్ నెంబర్ 27 లో ఎకొప్యూర్ సాని ట రీ నాప్కిన్ పాడ్స్ తయారీ యూనిట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, డి యం అండ్ హెచ్ ఓ, డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ, ఎల్‌డిఎం , జిఎం డిఐసి, డి ఈ ఓ, ఆర్ ఓ టి జి బి, మెప్మా సిబ్బం ది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పా ల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో అన్ని శాఖ ల సహకారంతో మంచి కార్యక్ర మాన్ని ఎకోప్యూర్ సానిటరీ తయారీ యునిట్ ను బుధవా రం ప్రారంభించు కున్నామన్నా రు. వైద్యులు ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారని, ముఖ్యంగాఆడ పిల్లలకు ఏ వయసులో అవసరమో వాటి గురించి అవగాహ న కల్పించాలని ఆన్నారు. ఇది చదువుకునే బుక్స్ లో పాఠ్యాం శంగా ఉంటుంది దాని గురించి మీ అందరికీ కూడా అవగాహ న ఉన్నదని, ఇది చాలా ము ఖ్యమైన అంశం కావున మహి ళలకు తెలిసి ఉండాలని, వారి తోపాటు పిల్లలకు,తల్లి దండ్రులకు,టీచర్స్ కు దీనిపై అవగా హన ఉండాలన్నారు. అమ్మాయిలకు పీరియడ్స్ వచ్చే సమ యంలో వారి కి తగు సూచనలు సలహాలు ఇవ్వాలని, ఈ విషయంపై ఇదివరకే ఆరోగ్య పాఠశాలలో కూడా మాట్లాడ డం జరిగిందన్నారు. ఈ అంశా న్ని ఆరోగ్య పాఠశాల కార్యక్ర మంలో చర్చించడం జరుగు తుందన్నారు. ఈ సమయం లో రక్తహీనత భారిన పడకుం డా తగు జాగ్రత్తలు పాటించా లని ఆన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనిట్ ద్వా రా సానిటరీ పాడ్స్ తయారు చేసి పాఠశాలల కు పంపించ డం జరుగుతుందని తెలిపారు. దీనితో పాటు ఐరన్ ఫాలిక్ ఆ సిడ్ టాబ్లెట్స్ కూడా తప్పకుం డా అమ్మాయిలు వేసుకోవాల ని, మధ్యాహ్నం భోజనంలో కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు గాని ఏవైతే ఇ స్తున్నారో వాటిలో కూడా ఐరన్ కలిగి ఉంటుందని, హిమోగ్లో బిన్ అమ్మాయిలలో 11 నుండి 12 వరకు తప్పనిసరిగా ఉండా లన్నారు. పిల్లలు మంచిగా చ దువు కోవాలన్నా, ఆటలాడు కోవాలన్నా బ్లడ్ సర్కులేషన్ కరెక్ట్ గా ఉండాలన్నారు. 12 శాతం కు పైనే ఉండాలని, ఆడ పిల్లలకు హిమోగ్లోబిన్ అలా ఉ న్నప్పుడు పిల్లలు ఆక్టివ్ గా ఉంటారని పేర్కొన్నారు.

# అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది

## జనహిత అన్నపూర్ణ 344 వ సారి అన్నదాన కార్యక్రమం



**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 344 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 344 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలచే అన్నదాన కార్యక్రమం లో భాగంగా జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత దుబాయ్ వాస్తవ్యులు కొలిపాక రుచిత-లక్ష్మీనారాయణ దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు హనుమాండ్ల రమాదేవి, కందుల రాజన్న కార్యవర్గ సభ్యులు చిరంజి సత్యనారాయణ, పాతకాల కుమార్, నిచ్చకోల గురుస్వామి పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌కి శుభాకాంక్షలు తెలిపిన తాళ్లపల్లి శంకర్ గౌడ్



**బెల్లంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర సచివాలయంలో మంత్రి బాధ్యతలు స్వీకరించిన డా. ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శంకర్ గౌడ్, మొక్కుదెబ్బ రాష్ట్ర నాయకులు, ముదం రఘు తదితరులు పాల్గొన్నారు. వివేక్ వెంకటస్వామి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఈ శుభవార్తను పలువురు అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి వంటి నాయకులు కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

